రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 20 : లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామ సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కందుకూరు మండలం కొలన్‌గూడ గ్రామానికి చెందిన అద్దర్ల సత్తయ్య (50)ఫలక్‌నుమాలో ట్రాఫిక్ హోంగార్డుగా విధులు నిర్వరిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున డ్యూటీ నిమిత్తం బయలుదేరాడు. పోచారం గ్రామ సమీపానికి రాగానే ఓ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో హోంగార్డు కిందపడ్డాడు. కుడివైపు టైరు సత్తయ్యపై ఎక్కటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గోవిందర్‌రెడ్డి తెలిపారు.

ఘనంగా కార్తిక పూజలు

తట్టిఅన్నారంలోని చంద్రమౌళీశ్వర స్వామి దేవాలయంలో పూజలు

పెద్దఅంబర్‌పేట, నవంబర్ 20: కార్తిక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని శివాలయాల్లో భక్తుల రద్దీ నెలకొన్నది. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయాలు కిటకిటలాడాయి.

గిరిజామృత లింగేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్: కార్తిక మాసం మొదటి సోమవారం సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల్లోని శివలింగానికి తెల్లవారుజాము నుంచే విశేష అభిషేకాలను నిర్వహించారు. పట్టణంలోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరంలోని గిరిజామృత లింగేశ్వరస్వామికి ఉదయం నుంచి పంచామృతాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలను నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. శివాలయాల వద్ద కార్తిక శోభ సంతరించుకున్నది. దేవాలయం ఆవరణలో మహిళలు కార్తిక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు.

శంకర్‌పల్లి : కార్తిక మాసం మొదటి సోమవారం సందర్భంగా శంకర్‌పల్లిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న రవీందర్‌యాదవ్

కొత్తూరు, నవంబర్ 20: బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కొత్తూరు మండలం వైఎం తండా ఉప సర్పంచ్ వాల్యానాక్ ఆయన అనుచరులతో కలిసి సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ వాల్యానాయక్‌కు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ అంజయ్యయాదవ్‌ను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని నియోజకవర్గంలో ప్రతి ఓటరూ అనుకుంటున్నాడని చెప్పారు. అందుకోసమే బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి అంజయ్యయాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారిలో తోత్యానాయక్, శివరాంనాయక్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కన్నీళ్లే

- అభివృద్ధి కావాలా?..అరాచకం కావాలా?
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం

యాచారం : ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

యాచారం, నవంబర్ 20 : కాంగ్రెస్‌కు ఓటేస్తే చివరికి మిగిలేది కన్నీళ్లేనని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మంథన్‌గౌరెల్లి, కేసీతండా, మాల్, నల్లవెల్లి, తమ్మలోనిగూడ, చింతపట్ల, మొండిగౌరెల్లి గ్రామాల్లో ఆయన సోమవారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ప్రచారానికి గ్రామ గ్రామాన ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాయకులు, కార్యకర్తలు ఆయనకు గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ కావాలో..అరాచకాలు చేసే కాంగ్రెస్ కావాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. రైతులకు 24గంటల కరెంటు రావాలంటే కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఐదేండ్లకోసారి ప్రజల ముందుకు వచ్చే మల్‌రెడ్డి రంగారెడ్డి మాటలకు మోసపోవద్దన్నారు. ప్రజా ఆశీర్వాదంతో పట్నంలో మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడటం ఖాయమన్నారు. కాంగ్రెస్, బీజేపీల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసి బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీని అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాచ్చ భాష, సర్పంచ్‌లు విజయలక్ష్మి, మారు, సంతోష, కృష్ణ, ఎంపీటీసీ ఇస్రత్‌బేగం, నాయకులు కారింగు యాదయ్య, శంకర్‌నాయక్, యాదయ్యగౌడ్, జిల్లా రాములు, లక్ష్మీపతిగౌడ్, చిన్నోళ్ల యాదయ్య, ఖాజు, శంకర్‌గౌడ్, గోపాల్, వెంకటేశ్, దానయ్య, కిషన్, కార్యకర్తలు తదితరులున్నారు.

మంచిరెడ్డి విజయానికి మేము సైతం..

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవటం కోసం మేము సైతమంటున్నారు.

యాచారం : బీఆర్ఎస్ ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నారీమణులు. పేదప్రజలు, మహిళల సంక్షేమానికి నిత్యం పాటుపడుతున్న బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మంచిరెడ్డి ఎంతో మంచి చేస్తున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో సోమవారం మహిళలు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల పైఅవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతను ఆశీర్వదించండి

ఇబ్రహీంపట్నంరూరల్ : ప్రతినిత్యం ప్రజల అభ్యున్నతితో పాటు నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ కృపేశ్, వైస్ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహిస్తు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు

మంచాల : ఇబ్రమీంపట్నం నియోజక వర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోడలు మౌనికారెడ్డి అన్నారు. చిత్తాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సుకన్య, బీఆర్ఎస్ నాయకులు ఏర్పుల చంద్రయ్య, పెద్దిరాజు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

పెద్దఅంబర్‌పేట : మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతిరెడ్డి కోరారు. 4వ వార్డు పరిధి పెద్దఅంబర్‌పేటలోని కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆర్కేనగర్‌లో కౌన్సిలర్ పాశం అర్చన ఇంటింటి ప్రచారం చేశారు.

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న మహిళలు

ఇబ్రహీంపట్నం రూరల్: సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ, వైస్ఎంపీపీ

పెద్దఅంబర్‌పేట : ప్రచారం నిర్వహిస్తున్న కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యావతిరెడ్డి తదితరులు